

ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి

కౌడిపల్లి నవంబర్ 13 ప్రజా జ్యోతి:

మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నూతన గృహప్రవేశ కార్యక్రమం జరిగింది.

వివరాలు 2లో



శనివారం 14 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:10

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆర్థిక భరోసా జీవిత బీమా భద్రత

- వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క




నవంబర్ 13 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని విజయవంతం చేసేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లనుఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు, అమలు, నమోదు ప్రక్రియ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వివరాలు 2లో

నాకు కుర్చీ కావాలి.. నాకు పదవి కావాలి



నవంబర్ 13 మెదక్ జిల్లా బ్యూరో ప్రజా జ్యోతి :

మెదక్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నువ్వా నేనా అన్న రీతిలో పిఏసిఎస్ నామినేటెడ్ పోస్టుల భర్తీకి నానా ఎత్తుగడలు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికే జిల్లాలో కొన్ని పీ ఏ సి ఎస్ నామినేటెడ్ చైర్మన్ ల పదవులకు పలవుర్ని ఎంపిక చేయగా మిగిలిన పిఏసిఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గం రేసులో కాంగ్రెస్ దళం లోని నాయకులు ఓసీలు బీసీలు అని తేడా లేకుండా చక్రం తిప్పుతున్న వైనం జిల్లా వ్యాప్తంగా నెలకొంది .

వివరాలు 2లో

- ఒక్కో పిఏసిఎస్ పరిధిలో ముగ్గురు నుండి అయిదుగురు నేతల పైరవీలు

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

- డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి

- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



నవంబర్ 13 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రేవ్, నాన్‌గ్రేవ్, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసులతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు.

వివరాలు 2లో

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆర్థిక భరోసా జీవిత బీమా భద్రత

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కులమతాలు, ఆదాయ పరిమితులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే ఈ పథకం ఉద్దేశమని వివరించారు.నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పథకం అమలుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్లు సమన్వయంతో చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వేలో సేకరించిన కుటుంబాల వివరాలు, పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్న రేషన్ కార్డుల సమాచారాన్ని ఆధారంగా చేసుకొని కుటుంబాల నమోదు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను కూడా సర్వే ఆధారంగా పరిశీలించి పథకంలోకి తీసుకురావాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలు, వార్డులు, డివిజన్లలో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నమోదు కేంద్రాల వివరాలు, తేదీలు, సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని తెలిపారు. నామినీల ఎంపికపై స్పష్టమైన అవగాహన కల్పించాలిబీమా మొత్తానికి ఒకరిని లేదా ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకునే స్వేచ్ఛ కుటుంబాలకు కల్పించినట్లు ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకుంటే తమకు నచ్చిన విధంగా బీమా మొత్తాన్ని పంపిణీ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.దరఖాస్తుల నమోదు అనంతరం వాటిలోని వివరాలను కుటుంబ సభ్యులకు పూర్తిగా చదివి వినిపించి, వారికి అర్థమయ్యేలా వివరించిన తర్వాతే సంతకాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాము ఏ పథకం కోసం సంతకం చేస్తున్నారో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.నవంబర్ 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని ప్రతి కుటుంబానికి పథకం లక్ష్యాలు, ప్రయోజనాలు, నమోదు విధానం, నామినీల ఎంపిక తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.నవంబర్ 17, 18 తేదీల్లో ప్రజలకు పథకం అమలు, నమోదు ప్రక్రియపై ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన ప్రచార సామగ్రిని అందుబాటులో ఉంచాలని సూచించారు. మీడియా ద్వారా కూడా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి కుటుంబానికి పథకం సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా అమలు చేస్తున్న ఈ ప్రతిష్టాత్మక పథకం విజయవంతానికి జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అధికార యంత్రాంగం పూర్తి బాధ్యతతో, సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం పాటించాలి: సీఎస్ సంజయ్ జాజు

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలు, బీమా ప్రయోజనం పొందే వారి వివరాలు, నామినీల సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.నవంబర్ 19 నుంచి తదుపరి 15 నుంచి 20 రోజుల వ్యవధిలో నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం విధివిధానాలపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత శాఖల అధికారుల ద్వారా నివృత్తి చేసుకొని, అమలులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ వీడియో సమావేశంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతి కేసులో పక్కా సాక్ష్యాధారాలు సేకరించి, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేయాలని, దర్యాప్తు పూర్తి చేసి సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు.మిస్సింగ్ కేసుల్లో బాధితుల ఆచూకీ గుర్తించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని, ఎన్‌బీడబ్ల్యూ కేసుల్లో వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు.నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. ప్రజల్లో భద్రతా భావాన్నిపెంపొందించేందుకు ప్రతిరోజూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో పోలీసు నిఘా పెంచాలని ఆదేశించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన 34 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రమేష్,వెంకటేశ్వర్లు,సీఐలు, ఎస్ఐలు,ఇతరపోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

నాకు కుర్చీ కావాలి.. నాకు పదవి కావాలి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పలు ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలు (పిఎసిఎస్) సహా వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తుండగా ఈ నెలలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది.

"60 శాతం కోట మరియు సామాజిక న్యాయం:-

రిజర్వేషన్ల ప్రకారం 60% నామినేటెడ్ పోస్టులకుమాజీ ఎం సి సి అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు మన వద్ద సంఘాల నాయకులు సీనియర్ నియోజకవర్గ నేతలకు కేటాయించాలని నిర్ణయించారు. ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు అలాగే మహిళలకు తగిన విధంగా ప్రాతినిధ్యం కల్పించేలా పార్టీ నాయకత్వం నిర్వహించిందని తెలుస్తోంది.

కార్యకర్తలఎదురుచూపులు:

డిసెంబర్ 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన క్షేత్రస్థాయి నాయకులు ఎదురుచూస్తున్నట్లుగా స్పష్టం అవుతుంది.

లిబడా నాయకుల చుట్టూ ప్రదక్షిణలు :-

పార్టీని విడకుండా గ్రామస్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయి వరకు క్షేత్రస్థాయిలో పనిచేసినటువంటి సీనియర్ నాయకులు,గత సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిపాలైన నాయకులు తప్పనిసరి దిక్కుతోచని పరిస్థితులు ఎలాగైనా నామినేటెడ్ పోస్టులను దక్కించుకోవాలని ఎమ్మెల్యేలు టి పి సి సి నాయకుల చుట్టూ తిరుగుతున్నటువంటి పరిస్థితి నెలకొంది.

బీసీలకు న్యాయం జరిగేనా నామినేటర్ పోస్టులు దక్కేనా..?

జిల్లా వ్యాప్తంగా ఓ సి లు తమదైన శైలిలో ఇప్పటికే నియోజకవర్గ నాయకులతో కలిసి రాష్ట్ర నాయకుల వద్ద పైరవీలు చేస్తున్ననేపథ్యంలో గత 15 నుండి 20 సంవత్సరాల కాలంలో పార్టీలో బలోపేతంగా క్షేత్రస్థాయిలో పనిచేసిన బీసీలకు న్యాయం జరుగుతుందని నమ్మకంతో ఉన్నటువంటి నాయకులకు చేదు అనుభవాలు ఎదురైతే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు జిల్లా వ్యాప్తంగాప్రశ్నార్థకంగా మారనుందా..? నామినేటెడ్ పోస్టులకు ఎప్పుడు మోక్షం కలుగుతుందోనని ఎదురుచూస్తున్న పరిస్థితి జిల్లా వ్యాప్తంగా నెలకొంది.

ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులచే గృహప్రవేశం చేయించారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలలో, బడుగు బలహీన వర్గాల కుటుంబాలలోనీ సొంతింటి కలను మన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు పథకం ఒక వరం లాంటిదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు డైన షేక్ నరసింహ గౌడ్ కి ఆవుల రాజు రెడ్డి శుభాకాంక్షలు తెలిపాడు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు షేక్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ నా స్వంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపాడు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, పలువురు ప్రముఖులు, గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రబీ సాగులో నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు

- వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి

- ధాన్యం కొనుగోళ్లలో రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందాలి

- వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్య, భూసేకరణ, బి బి జి రామ్ జి,వీధికుక్కల

- నియంత్రణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్

నవంబర్ 13 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

రాబోయే రబీ 2026-27 సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగుప్రణాళికరూపొందించాలని,రైతులనుప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జుసూచించారు. ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని పరిస్థితుల నేపథ్యంలో వరి సాగును నివారించి ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, విద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, వివిజి రామ్ జి పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పలు అంశాలను సమీక్షించారు. మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ప్రత్యామ్నాయ పంటల సాగు..ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి రబీ 2026-27 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేనందున వరి సాగును నివారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు సూచించారు. రైతులను ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లించాలని, సూక్ష్మ సేద్య విధానాలనుప్రోత్సహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ, ఖరీఫ్ పంటల ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

రైతులు నష్టపోకుండా చూడాలి...

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుతో కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర పథకాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు నష్టంజరగకూడదు

ప్రస్తుతం ప్రైవేటుమార్కెట్‌లో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించినప్పటికీ కనీస మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కనీస మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోకుండా చూడాలని స్పష్టం చేశారు.అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోళ్లకు సిద్ధంగా ఉంచాలని, రైతులందరి వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం సేకరణ ప్రక్రియను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు హాజరు పెంచాలి...

పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 90 శాతానికి పెంచాలివిద్యాశాఖపై సమీక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరును పర్యవేక్షించాలని, విద్యార్థుల హాజరు కనీసం 90 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాలల వారీగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని క్రమం తప్పకుండా సమీక్షించాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు మెరుగ్గా





ఉంటే విద్యార్థుల హాజరు కూడా పెరుగుతుందని, క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ అభ్యసన వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.విద్యా మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలి.రూసా 2.0, పీఎం ఉషా పథకాల కింద మొత్తం 41 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 8 పనులు పూర్తయ్యాయని, మరో 33 పనులు పురోగతిలో ఉన్నాయని సీఎస్ తెలిపారు. మంజూరైన నిధుల్లో ఇప్పటివరకు 41 శాతం మాత్రమే ఖర్చు చేసినందున మిగిలిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

పీఎం శ్రీ పథకాల నిధులు..

సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద మంజూరైన నిధులను కూడాపూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్ల వ్యయంతో 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు రూ.625 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పనుల పురోగతిని కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షిస్తూ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.అదేవిధంగా రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణలో జాప్యం ఉండకూడదుప్రభుత్వ అభివృద్ధి పనులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన



భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సీఎస్ సూచించారు.భూసేకరణ కోసం అవసరమైన నిధులను కలెక్టర్ల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేస్తామని తెలిపారు.

వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు..

గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కల సమస్యను సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకుఅనుగుణంగా పరిష్కరించాలని సీఎస్ సూచించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీధి కుక్కలను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటిని పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వి బి జి రామ్ జి కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధా

న్యత..వి బి జి రామ్ జి పథకం కింద చేపట్టే పనులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, గ్రామాల్లో నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సూచించారు. నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడే పనులను విస్తృతంగా చేపట్టాలని, అన్ని కాలువలను శుభ్రం చేసి అవసరమైన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి జో.జి, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, డీ.ఈ.ఓ రాజు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్







నవంబర్ 13 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండాఅని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..గిరిజన హక్కుల కోసం బ్రిటిష్ పాలకులపై వీరోచితంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజనుల ఆరాధ్య దైవంభగవాన్ బిర్సా ముండా అని కొనియాడారు.బిర్సా ముండా గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. బ్రిటిష్ పాలకుల దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపించారని తెలిపారు. ఆయన చేసిన పోరాటం, త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.గిరిజనుల అభ్యున్నతి,విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిర్సా ముండా ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ, ఆయన స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు.అనంతరం బిర్సా ముండా జయంతి సందర్భంగావివిధపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమంటోలు, సర్టిఫికెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ప్రతిభ చాటిన విద్యార్థికి సన్మానం

కొడిపల్లి నవంబర్ 13 ప్రజాజ్యోతి:

ఈనెల ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ విభాగంలో జాతీయస్థాయి ప్రతిభ చాటిన ఆర్ గణేష్ వెల్మకన్న విద్యార్థి ను ఆ గ్రామ సర్పంచ్ శివ లీల సతీష్ కుమార్ శుక్రవారం శాలువాతో సన్మానించి ఐదు వేలు నగదు ప్రోత్సాహం అందజేశారు. శుక్రవారం వెల్మకన్న ఉన్నత పాఠశాలలో బాల గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ హాజరయ్యారు . అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వెల్మకన్న గ్రామం జాతీయస్థాయిలో పేరు రావడానికి కారకుడైన గణేష్ ను సన్మానించినందుకు చాలా గర్వంగా ఉంది అన్నారూ. ఇలానే ఆటలలో, చదువులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వెల్మకన్న పాఠశాల విద్యార్థులకు ఇలానే నగదు ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు చిల్డ్రన్ డే సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి ఎచ్ ఏం మరియు ఉపాధ్యాయులు పూల మాల వేసి నెహ్రూ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులకు గేమ్స్ పెట్టీ ప్రైజ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభు, వార్డ్ సభ్యులు గణేష్ ,శత్రు ,వహీదాబేగం కార్యకర్తలు రజాక్, సాయి ,నవీన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజ, పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.



30 మంది ప్రయాణికులు ఉంటే మీ వద్దకే ఆర్టీసీ బస్సు.....

- కార్తీక మాసంలో టూర్లకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు....

- నర్సాపూర్ ఆర్టీసీ డిఎం రామ్మోహన్....

కొల్చారం, నవంబర్ 13(ప్రజాజ్యోతి)

కార్తీక మాసం సందర్భంగా భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సు సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు నర్సాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్ మోహన్ తెలిపారు. కనీసం 30 మంది ప్రయాణికులు ఒక బృందంగా ఉంటే వారు కోరుకున్న ప్రాంతానికి నేరుగా వారి వద్దకే ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.శబరిమల, గాణుగాపూర్, యాదగిరిగుట్ట, శ్రీశైలం, అరుణాచలం, తిరుపతి, వేములవాడ తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రయాణించే ప్రాంతం, దూరాన్ని బట్టి బస్సు చార్జీలు నిర్ణయించబడతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డీఎం రామ్ మోహన్ సూచించారు. మరిన్ని వివరాలు, బస్సుల బుకింగ్ కోసం 6304754602 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.



మంచిర్యాల తండా గ్రామపంచాయతీ భవనాన్ని శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వాస్

ప్రజా జ్యోతి నవంబర్ 13

సంగారెడ్డి జిల్లావట్టిపల్లి మండలం మంచిర్యాల గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని సర్పంచ్ జ్యోతి మోహన్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వాస్ గారు ఆత్మ కమిటీ చైర్మన్ కచ్చర్ రావు మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వినయ్ గౌడ్ పార్టీ అధ్యక్షులు వెంకట గారు వట్ పల్లి సర్పంచ్ రవిగారు గోరేకల్ లింగ రెడ్డిగారు మాజీ ఎక్స్ ఎంపీపీ విటల్ గారు మాజీ ఎంపిటిసి శంకరప్ప గారు వఇ ఖఎఇ డైరెక్టర్ దిగంబర్ రావు గారు గారు యువ నాయకులు ప్రవీణ్ గౌడ్ పోచయ్య శ్రీనివాస్ రెడ్డి గ్రామ సెక్రెటరీ రమేష్ గారు ఉప సర్పంచ్ సునీత షర్వన్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రాంపూర్ కిష్టాపూర్ గ్రామాలలో....
పంటల మార్పిడి నీటి సంరక్షణపై రైతులకు అవగాహన సదస్సు.....





కొల్చారం, నవంబర్13(ప్రజా జ్యోతి)

కొల్చారం మండలంలోని రాంపూర్, కిష్టాపూర్ గ్రామాలలో ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కొల్చారం మండలంలోని రాంపూర్ ,కిష్టాపూర్ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు పంటల మార్పిడి, నీటి సంరక్షణ, వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్వేత కుమారి మాట్లాడుతూ భూగర్భ జలమట్టం తగ్గుతున్న నేపథ్యంలో నీటి లభ్యతను బట్టి తక్కువ నీటితో సాగయ్యే మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, అలసంద, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అనుకూలమైన భూముల్లో ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కూరగాయల సాగు చేపట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న, సన్నకారు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టి, నీటి పొదుపు పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. వి జి బి రామ్ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, గ్రామస్థాయిలో సోక్‌పిట్స్, వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్స్ నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవాలని సూచించారు.మిషన్ భగీరథ ఏఈ మాట్లాడుతూ ప్రతి ఇంటి నీటి కనెక్షన్‌కు ఆన్--ఆఫ్ వాల్వ్ ఏర్పాటు చేసుకొని అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించాలని, వృథాను అరికట్టాలని కోరారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పి ఓ, ఏపీఓ, మిషన్ భగీరథ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు నెల్లి రాజు సంగమేశ్వర్, స్వప్న ఊశయ్య, ఉపసర్పంచులు శ్రీశైలం, నిర్మల శేఖర్ యాదవ్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ జంగిడి పోచయ్య, రైతులు పాల్గొన్నారు.

జహీరాబాద్ చెరుకు రైతులకు త్వరలో తీపి కబురు
- రూ.5000 మద్దతు ధరపై కేన్ కమిషనర్ సానుకూల హామీ

జహీరాబాద్, నవంబరు 13(ప్రజా జ్యోతి న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్ ప్రాంత చెరుకు రైతులకు త్వరలోనే ప్రభుత్వం నుంచి తీపి కబురు అందనుంది. చెరుకు మద్దతు ధరను టన్నుకు రూ. 5000/- గా నిర్ణయించా లని కోరుతూ జహీరాబాద్ రైతుల బృందం సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర కేన్ కమిషనర్ నర్సిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం పెరుగుతున్న సాగు ఖర్చులు, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వారు కమిషనర్ దృష్టికి తీసు కెళ్లారు. ఆరుగాలం కష్టపడుతున్న చెరుకు రైతులకు మద్దతు ధర రూ. 5000/- ఇస్తేనే గిట్టుబాటు అవుతుందని, తక్షణమే ఈ మేర ధరను ప్రకటించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతుల విన్నపాలపై కేన్ కమిషనర్ నర్సిరెడ్డి సానుకూలంగా స్పందించారు. రాబోయే 3-4 రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం సంబంధిత శాఖా మంత్రు లతో విస్తృతంగా చర్చించి, మద్దతు ధర పెంపుపై జహీరాబాద్ ప్రాంత రైతులకు త్వరలోనే తీపికబురు అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జగన్నాథ్ రెడ్డి మరియు జహీరాబాద్ నియోజకవర్గ చెరుకు రైతులు పాల్గొన్నారు.



ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా...?
- ఆర్‌అండ్‌బీ అధికారులు.. ఈ గుంతలు పూడ్చేది ఎప్పుడు....?
- మెదక్- సంగారెడ్డి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు....
- చిన్న ఘనపూర్ నుంచి రంగంపేట, సంగాయిపేట, పోతాంశెట్టిపల్లి చౌరస్తా వరకు అధ్వానంగా రహదారి....- ప్రయాణికులు, వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్....

కొల్చారం, నవంబర్ 13(ప్రజాజ్యోతి)

మెదక్--సంగారెడ్డి ప్రధాన రహదారి రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు, వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామ శివారు నుంచి రంగంపేట, సంగాయిపేట, పోతాంశెట్టిపల్లి చౌరస్తా వరకు రహదారి అనేక చోట్ల గుంతలు గుంతలుగా మారడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఈ మార్గంలో పెద్ద సంఖ్యలో బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనాలను సురక్షితంగా నడపడం కష్టంగా మారిందని వాహన చోదకులు చెబుతున్నారు. గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనాలు పక్కకు మళ్లడం, ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకోవడం ఇబ్బందిగా మారుతోందని తెలిపారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతల కారణంగా ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో అవి కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని చెబుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని పేర్కొన్నారు.రహదారి గుంతలమయంగా మారడంతో వాహనాల వేగం తగ్గిపోవడంతో పాటు ప్రయాణ సమయం కూడా పెరుగుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. గుంతల కారణంగా వాహనాల టైర్లు, ఇతర విడిభాగాలు దెబ్బతింటున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ రహదారిపై ప్రయాణించే వారికి కూడా ఇబ్బందులు తప్పడం లేదని





తెలిపారు. చిన్న ఘనపూర్ గ్రామ శివారు నుంచి రంగంపేట, సంగాయిపేట, పోతాంశెట్టిపల్లి చౌరస్తా వరకు ఉన్న రహదారిని సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు వెంటనే పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. కేవలం తాత్కాలికంగా గుంతలను పూడ్చడం కాకుండా రహదారిని పూర్తిస్థాయిలో పరిశీలించి అవసర మైన చోట నాణ్యమైన మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారి కావడంతో అధికారులు ఇకనైనా స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. “ఆర్‌అండ్‌బీ అధికారులు.. ఈ గుంతలు పూడ్చేది ఎప్పుడు?” అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

సాగునీటి వనరుల బలోపేతానికి ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక చొరవ..

- రెండు చెరువుల అభివృద్ధికి రూ.3.32 కోట్లు

నవంబర్ 13 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న సాగునీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. 2025 ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న హవేలిఘనపూర్ మండలంలోని పెద్ద చెరువు, మెదక్ మండలం రాయన్‌పల్లి చెరువు మరమ్మతుల కోసం మొత్తం రూ.332.90 లక్షలు (రూ.3 కోట్ల 32 లక్షల 90 వేల రూపాయలు) మంజూరయ్యాయి. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవ, కృషి ఫలితంగా ఈ నిధులు మంజూరైనట్లు సమాచారం.

హవేలిఘనపూర్ పెద్ద చెరువుకు రూ.108.10 లక్షలు:

2025 ఆగస్టులో కురిసిన భారీ వర్షాల కారణంగా హవేలిఘనపూర్ మండలంలోని పెద్ద చెరువు కట్ట తెగిపోయి తీవ్రంగా దెబ్బతింది. దీంతో చెరువు కట్ట మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కోసం రూ.108.10 లక్షలు (ఒక కోటి 8 లక్షల 10 వేల రూపాయలు) మంజూరయ్యాయి. ఈ నిధులతో దెబ్బతిన్న చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించనున్నారు.

రాయన్‌పల్లి చెరువుకు రూ.224.80 లక్షలు:

అదేవిధంగా మెదక్ మండలం రాయన్‌పల్లి చెరువు కూడా భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. వరద నీటి ఉధృతికి చెరువులోని లో లెవల్ ధోని కొట్టుకుపోవడంతో పాటు హై లెవల్ కాలువ కట్ట తెగిపోయింది. ఈ మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కోసం ప్రభుత్వం రూ.224.80 లక్షలు (రెండు కోట్ల 24 లక్షల 80 వేల రూపాయలు) మంజూరు చేసింది. ఈ నిధులతో దెబ్బతిన్న లో లెవల్ ధోని, హై లెవల్ కాలువ కట్ట పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు.

రైతులకు సాగునీటి భద్రత..

గ్రామీణ ప్రాంతాలకు ప్రయోజనం:



GOVERNMENT OF TELANGANA
ABSTRACT
IRRIGATION & CAD (PC) DEPARTMENT
G.O.RT.No.333 Dated:28.10.2020
Read:
ORDER:
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
T.SRIDHAR
SECRETARY TO GOVERNMENT
//FORWARDED BY ORDER//
SECTION OFFICER

భారీ వర్షాలు, వరదల కారణంగా చెరువుల కట్టలు తెగిపోవడం, కాలువలు, నీటిపారుదల వ్యవస్థలు దెబ్బతినడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాలు నీటమునగడం, వ్యవసాయ భూముల్లో ఇసుక, మట్టి పేరుకుపోవడం, పంటలు దెబ్బతినడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. అలాగే గ్రామీణ రహదారులు, వంతెనలు, డ్రైనేజీ వ్యవస్థలు, విద్యుత్ సదుపాయాలు, నివాస గృహాలు సైతం భారీ వర్షాల ప్రభావానికిగురవుతున్నాయి. ఈ నేపథ్యంలో చెరువుల కట్టలు, కాలువలు, నీటి నిర్వహణ వ్యవస్థల పునరుద్ధరణ ఎంతో కీలకంగా మారింది. హవేలిఘనపూర్, రాయన్‌పల్లి చెరువులకు నిధులు మంజూరు కావడంతో ఆయా ప్రాంతాల్లో సాగునీటి వనరుల బలోపేతానికి మార్గం సుగమమైంది. మరమ్మతు పనులు పూర్తయితే చెరువుల నీటి నిల్వ సామర్థ్యం, నీటి నిర్వహణ మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల పెంపునకు, వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడనుంది. మెదక్ నియోజక వర్గంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న సాగునీటి వనరుల



పునరుద్ధరణపై ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక దృష్టి సారించి రెండు చెరువుల మరమ్మతులకు రూ.3.32 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించడంపై రైతులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు అండగా ఎమ్మెల్యే మాణిక్ రావు

- లబ్ధిదారులకు ఎల్ ఓ సి పత్రాల అందజేత

జహీరాబాద్, నవంబర్ 13(ప్రజా జ్యోతి న్యూస్)

వైద్య చికిత్స నిమిత్తం న్యాల్కల్ మండల మెటల్ కుంట గ్రామానికి చెందిన అలిగి బాగమ్మ గారికి ?.2,2000 /- విలువ గల ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను క్యాంపు కార్యాలయంలో అందజేసిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అత్యవసర పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం పొందలేని ప్రజలకు ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతగా భావించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ వైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, హోతి బి గ్రామ సర్పంచ్ మచ్చేందర్, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, పీటర్ తదితరులు పాల్గొన్నారు.



కల్వేర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కల్వేర్, నవంబర్ 13, ప్రజాజ్యోతి:

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వేర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఉపాధ్యాయ, అధికారుల పాత్రలను పోషిస్తూ పాఠశాల పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా కె. అశ్విని, జిల్లా విద్యాశాఖ అధికారిగా డి. ఇందు , ప్రధానో పాధ్యాయురాలిగా డి. దీప్తి వ్యవహరించారు. విద్యార్థులు అధికారుల పాత్రలు పోషిస్తూ పాఠశాల నిర్వహణ, విద్యా పరిపాలనపై అవగాహన పెంపొందించు కున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సంజీవ్ కుమార్, ఉపాధ్యాయుల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.



విద్యార్థినుల భద్రతకు షీ బాక్సులు

- సమస్యలు, వేధింపులపై రహస్యంగా ఫిర్యాదు చేసే అవకాశం

రాయికోడ్ నవంబర్ 13(ప్రజా జ్యోతి):

విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలు,వేధింపులను ఎలాంటి భయం లేకుండా, తమ గుర్తింపును గోప్యంగా ఉంచుతూ పోలీసుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి పాఠశాలలో షీ బాక్సులను ఏర్పాటు చేసినట్లు ఎస్‌హెచ్ఓ చైతన్యకిరణ్ తెలిపారు.సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు పాఠశాలల్లో షీ టీమ్స్ సహకారంతో షీ బాక్సులను ఏర్పాటు చేశారు. ఇందులో తెలంగాణ మోడల్ స్కూల్,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అల్లాపూర్ గురుకుల పాఠశాల, శ్రీ వివేకానంద హైస్కూల్,రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలు ఉన్నాయి.ఈ సందర్భంగా షీ టీమ్స్ సిబ్బంది విద్యార్థినులకు మహిళలు, బాలికల భద్రత,వ్యక్తిగత రక్షణ, ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులు,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలు, వేధింపులను షీ బాక్సుల ద్వారా రహస్యంగా తెలియజేయవచ్చని ఎస్‌హెచ్ఓ సూచించారు.అందిన ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బాలికలు ఎలాంటి భయం లేకుండా విద్యను అభ్యసించేలా సురక్షిత వాతావరణం కల్పించడమే ఈ





కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, వారి భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఎస్‌హెచ్ఓ తెలిపారు.

ఫతేపూర్‌లో ఉచిత టీబీ ఎక్స్‌రే వైద్య శిబిరం

- టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి -వైద్య సిబ్బంది

కల్హేర్,13.నవంబర్.ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో శుక్రవారం ఏసీఎఫ్ (యాక్టివ్ కేస్ ఫైండింగ్) కార్యక్రమంలో భాగంగా ఉచిత టీబీ ఎక్స్‌రే వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్థులకు ఉచితంగా ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ టీబీ వ్యాధిపై ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని, సరైన సమయంలో వ్యాధిని గుర్తించి వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ ప్రకాష్, హెచ్ఐ రామచందర్, ఏఎన్ఎం కవిత, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఘనంగా దిగ్వాల్ జడ్పిహెచ్ఎస్ బాలల దినోత్సవ వేడుకలు

జహీరాబాద్, నవంబర్ 13(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిగ్వాల్‌తో పాటు మండలంలోని వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహ భరితంగా ఘనంగా నిర్వహించ బడ్డాయి. దిగ్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకలకు మండల విద్యాధి కారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి, ఉపాధ్యాయు లు మరియు విద్యార్థులు స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాన మంత్రి, దివంగత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించు కొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. విద్యార్థులకు వివిధరకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు, దార్శనిక నాయకుడు, ప్రముఖ రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. విద్య, శాస్త్రీయ దృక్పథం మరియు జాతీయ సమైక్యతకు ఆయన అందించిన సేవలను ప్రత్యేకంగా గుర్తు చేశారు. పిల్లల పట్ల అపారమైన ప్రేమను రాగాలు కలిగిన నెహ్రూను



చిన్నారులు ఆప్యాయంగా 'చాచా నెహ్రూ' అని పిలుచుకునే వారని తెలిపారు. దేశ భవిష్యత్తు చిన్నారుల చేతుల్లోనే ఉందని, వారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు మరియు ఉన్నతమైన నైతిక విలువలను అందించడం ద్వారానే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించ గలమని నెహ్రూ బలంగా విశ్వసించారని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సృజనాత్మకత, దేశభక్తి, శాస్త్రీయ ఆలోచనా విధానం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించు కొని భవిష్యత్తులో దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఈ



సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. శ్రీనివాస్‌తో పాటు వెంకటేశ్వర గౌడ్, రాంచందర్, భీంవంశీ, మైకాల శ్రీనివాస్, ఇష్తేకార్, బద్రుద్దీన్, ఆనంద్, చంద్రశేఖర్, లలిత, భార్గవి, వసంత్ రాజ్, హిందీ కవిత, సమీనా, అబ్దుల్ ముజీబ్, జర్నప్ప తదితర ఉపాధ్యాయులు పాల్గొని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి అందించిన అమూల్యమైన సేవలను, ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలలే భారతదేశ భవిష్యత్తు -- వారి సమగ్ర వికాసమే దేశ ప్రగతికి పునాది.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- విద్యార్థులతో కలిసి చాచా నెహ్రూకు నివాళులర్పించిన ఉపాధ్యాయులు

రాయికోడ్ నవంబర్ 13(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని గల ఎంపీపీఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులకు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవులు,సల్మా,తులసి, శ్రావణి, శోభ తదితరులు పాల్గొన్నారు.




ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు

- అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి :

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క .లి

- జిల్లాలో పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .







సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :-

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు . శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు, అమలు, నమోదు ప్రక్రియ, అవగాహన కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన కుటుంబాలన్నింటినీ పథకం పరిధిలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో జన్మించి 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక కేంద్రాలు, నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, కుటుంబ జీవిత బీమా నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. నమోదు సమయంలో కుటుంబ సభ్యుల వివరాలు, బీమా ప్రయోజనం పొందే వ్యక్తుల వివరాలు, నామినీల సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు పత్రాలు, నమూనా పత్రాలు, ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పథకం అమలుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సిబ్బంది, సాంకేతిక సదుపాయాలు, ఇతర సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రజలందరికీ పథకం గురించి అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జానకిరెడ్డి, అదనపు డీఆర్డీఓ సూర్యారావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పస్తాపూర్ మైనారిటీ గురుకుల బాలికల వసతి గృహంలో

విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి

జహీరాబాద్, నవంబర్ 13(ప్రజా జ్యోతి న్యూస్)

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో పస్తాపూర్ మైనారిటీ గురుకుల బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు ను సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయ మూర్తి మాట్లాడుతూ... ప్రతీ విద్యార్థినులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించా లని అన్నారు. చదువుతో పాటు సాధారణ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కోకుండ ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగ మించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. బాలికల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిక్స్, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్ పై విద్యార్థు లకు తెలియజేసారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే 1098 కి ఫోన్ ద్వారా తెలుప వచ్చని సూచించారు. ఈ సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలియ జేసారు. ఈ సమాచారం గురించి తెలుసుకోవాలను కున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

కల్హేర్ /నారాయణఖేడ్, 13.నవంబర్ ప్రజాజ్యోతి:

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన వివాహాలు, గృహప్రవేశం, నూతన వస్త్రధారణ కార్యక్రమాలకు హాజరై ఆయా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.సిర్గాపూర్ మండలం పొట్‌పల్లి గ్రామానికి చెందిన కోటగిరి గాంగోండ కుమారుని వివాహ వేడుకకు, కంగ్టి మండలం మూర్కుంజాల్ గ్రామానికి చెందిన మీసాల సాయిలు కుమారుని వివాహానికి, తుర్కవాడం గ్రామ ఉపసర్పంచ్ పండరి కుమార్తె నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో రాంరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు.అదేవిధంగా నారాయణఖేడ్ మండలం నమ్లిమెట్ గ్రామ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు, కల్హేర్ మండలం అల్లిఖాన్‌పల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ లక్ష్మణ్ కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.





ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీలు నరసింహారెడ్డి, గుండు మోహన్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, రామ్ సింగ్, పరమేష్, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు, ఉపసర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్ సంగారెడ్డి, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ఎప్పటికి పూర్తి?

– ఐదేళ్లుగా అసంపూర్తిగా నిర్మాణ పనులు.. పాత భవనంలోనే విద్యార్థుల చదువులు

– ప్రభుత్వం సరియైన సమయంలో నిధులు అందించడంలో నిర్లక్ష్యం.

మా ?అధికారుల నిర్లక్ష్యంమా?.ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు..

నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని తల్లిదండ్రుల డిమాండ్

కల్హేర్, నవంబర్ 13, ప్రజాజ్యోతి:

కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభమై దాదాపు ఐదేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తికాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నూతన భవనం అందుబాటులోకి రాకపోవడంతో జడ్పీహెచ్ఎస్ పాత భవనంలోనే కళాశాల తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు.ఏళ్ల తరబడి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో కళాశాల భవనం ఎప్పుడు అందుబాటులోకి వస్తుందోనని విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి అదనపు నిధులు కేటాయించాలని, నిలిచిపోయిన నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నూతన భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.




రాసేది ఒక రేటు.. బిల్లులో మరో రేటు!


- కేతకి సంగమేశ్వర్ కాటన్ మిల్లులో పత్తి రైతుకు కోతల భారం

- లేబర్ చార్జీల వసూళ్లు.. పేమెంట్ సమయంలో అదనపు కటింగ్స్ -- రైతు ఆవేదన











రాయికోడ్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి):

ఆరుగాలం కష్టపడి పంట పండించిన పత్తి రైతుకు విక్రయ సమయంలోనూ ఇబ్బందులు తప్పడం లేదు. పత్తి కొనుగోలు సమయంలో ఒక ధర ప్రకటించి, తూకం వేసి పత్తిని కాలి చేసిన అనంతరం బిల్లులో మరో ధర నమోదు చేయడం, పేమెంట్ సమయంలో వివిధ రకాల చార్జీల పేరుతో డబ్బులు కోత విధించడం వంటి వ్యవహారాలపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు సమాచారం లేకుండా లేబర్ చార్జీలు, పేమెంట్ కటింగ్స్ పేరుతో డబ్బులు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. రాయికోడ్ మండల పరిధిలోని కేతకి సంగమేశ్వర్ ఇండస్ట్రీస్ కాటన్ మిల్లులో చోటుచేసుకున్న ఈ ఘటన పత్తి కొనుగోలు విధానంపై చర్చకు దారితీసింది. ఓ రైతు తన బొలెరో వాహనంలో పత్తిని తీసుకొని కేతకి సంగమేశ్వర్ కాటన్ మిల్లుకు విక్రయించేందుకు వెళ్లాడు. మిల్లులో ముందుగా పత్తిని తూకం వేశారు. అనంతరం మిల్లు నిర్వాహకుడు వచ్చి పత్తి నాణ్యతను పరిశీలించి, ఆరోజు క్వింటాలుకు రూ.8,900 ధర ఇస్తున్నట్లు రైతుకు తెలిపినట్లు సమాచారం. ప్రకటించిన ధరపై రైతు అంగీకారం తెలిపిన అనంతరం పత్తిని కాలి చేశారు. దీంతో రైతు తన పత్తికి ప్రకటించిన ధర ప్రకారం డబ్బులు వస్తాయని ఆశించాడు.అయితే పత్తి విక్రయం పూర్తయి బిల్లు చేతికి వచ్చిన తర్వాత పరిస్థితి మరోలా కనిపించింది. మిల్లు ఇచ్చిన బిల్లులో క్వింటాలుకు రూ.8,781 చొప్పున ధర నమోదు చేశారు. మొత్తం 925 కిలోల పత్తికి రూ.81,224.25గా బిల్లు రూపొందించారు. రైతుకు ముందుగా చెప్పిన రూ.8,900 ధరకు, బిల్లులో నమోదు చేసిన రూ.8,781 ధరకు మధ్య క్వింటాలుకు రూ.119 తేడా ఉండటంపై రైతు విస్మయం వ్యక్తం చేశాడు. ధర విషయంలో ముందుగా ఒక మాట చెప్పి,బిల్లులో మరో ధర నమోదు చేయడం వెనుక కారణమేమిటని ప్రశ్నిస్తున్నాడు.

చెప్పిన ధరకు.. బిల్లులో ధరకు తేడా ఎందుకు?

పత్తి విక్రయానికి ముందు రైతుకు స్పష్టంగా ధర తెలియజేయాల్సి ఉండగా,పత్తి తూకం వేసి కాలి చేసిన తర్వాత బిల్లులో తక్కువ ధర నమోదు చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతు అంగీకరించిన ధరనే బిల్లులో నమోదు చేయాల్సి ఉండగా, ధరలో మార్పు ఎందుకు జరిగిందో మిల్లు నిర్వాహకులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని రైతులు అంటున్నారు. పత్తి నాణ్యత, తేమ శాతం, ఇతర ప్రమాణాల ఆధారంగా ధరలో మార్పు ఉంటే ఆ విషయాన్ని ముందుగానే తెలియజేయాలని కోరుతున్నారు.

పేమెంట్ సమయంలో అదనపు కోతలు

ధర విషయంలోనే కాకుండా పేమెంట్ సమయంలోనూ రైతుకు అదనపు భారాలు ఎదురైనట్లు తెలుస్తోంది. రైతు ఆరోపణ ప్రకారం,పత్తి కాలి చేసిన అనంతరం డబ్బులు చెల్లించే సమయంలో క్వింటాలుకు రూ.30 లేబర్ చార్జీగా వసూలు చేస్తున్నామని, అంతేకాకుండా చెల్లించే మొత్తానికి లక్షకు ఒక శాతం వెయ్యి రూపాయల చొప్పున అదనపు కోత విధిస్తున్నట్లు తెలిపాడు. ఈ కోతలు ఎందుకు విధిస్తున్నారని పేమెంట్ చేసే సిబ్బందిని ప్రశ్నించగా, అందరి దగ్గర ఇలాగే తీసుకుంటున్నామని, లక్షకు ఒక శాతం లేదా క్వింటాలుకు ఒక కిలో చొప్పున కటింగ్ చేస్తున్నామని మిల్లు నిర్వాహకుడు చెప్పినట్లు రైతు వెల్లడించాడు.అయితే ఈ నిబంధనలు పత్తి తీసుకువచ్చిన సమయంలో ఎందుకు తెలియజేయలేదని రైతు ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం రాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. పత్తి తూకం పూర్తయి, విక్రయ ప్రక్రియ ముగిసిన తర్వాత పేమెంట్ సమయంలో అభ్యంతరం తెలిపినా చేసేదేమీ లేకపోవడంతో మిగిలిన డబ్బులు తీసుకొని వెనుదిరగాల్సి వచ్చిందని తెలిపాడు.

వాహనదారుడికి కూడా కమిషన్ చెల్లింపు

పత్తిని మిల్లుకు తీసుకువచ్చిన బొలెరో వాహనదారుడికి కూడా బత్త పేరుతో రూ.270 చెల్లించినట్లు రశీదులో నమోదైనట్లు తెలుస్తోంది. పత్తి విక్రయానికి రైతు వాహనాన్ని వినియోగించుకోవడంతో రవాణా ఖర్చులు, వివిధ చార్జీలు రైతుకు అదనపు భారంగా మారుతున్నాయి. పంట పండించడానికి పెట్టుబడులు పెట్టి, రవాణా ఖర్చులు భరించి మిల్లుకు తీసుకెళ్లిన తర్వాత కూడా చేతికి రావాల్సిన మొత్తంలో కోతలు పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత లేదా?

పత్తి కొనుగోలు చేసే సమయంలో రైతులకు ప్రకటించే ధర, తూకం వివరాలు, నాణ్యత ఆధారంగా చేసే కోతలు, లేబర్ చార్జీలు, పేమెంట్‌కు సంబంధించిన ఇతర రుసుముల వివరాలను ముందుగానే స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉంది. రైతు అంగీకరించిన ధరకు, బిల్లులో నమోదు చేసిన ధరకు తేడా ఎందుకు వచ్చిందో సంబంధిత మిల్లు యాజమాన్యం వివరణ ఇవ్వాల్సి ఉంది.అదేవిధంగా పేమెంట్ సమయంలో విధిస్తున్న కోతలకు సంబంధించి అధికారిక నిబంధనలు ఏమిటి? వాటికి రశీదులు ఇస్తున్నారా? అనే అంశాలపై కూడా స్పష్టత రావాల్సి ఉంది.

అధికారులు స్పందించాలి.. రైతులకు న్యాయం చేయాలి

పత్తి రైతులు ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు, పెట్టుబడుల భారాన్ని తట్టుకొని పంటను పండించిన రైతులకు చివరకు విక్రయ సమయంలోనూ ఇలాంటి అనుభవాలు ఎదురైతే వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కేతకి సంగమేశ్వర్ కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు విధానం, ధరల నమోదు, తూకాల వివరాలు, బిల్లులు, పేమెంట్ సమయంలో విధిస్తున్న కోతలపై సమగ్ర విచారణ చేపట్టాలని రైతులు కోరుతున్నారు. రైతుకు ముందుగా చెప్పిన ధరనే బిల్లులో నమోదు చేస్తున్నారా? అదనపు చార్జీలకు అధికారిక అనుమతులు ఉన్నాయా? అనే అంశాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు జరుగుతున్నట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పత్తి పండించేది రైతు.. ధర నిర్ణయించేది మిల్లులా? బిల్లు ఇచ్చేది ఒక రేటు.. చేతికి వచ్చేది మరో రేటు అయితే రైతుకు న్యాయం జరిగేది ఎక్కడ? అన్న ప్రశ్నలు ప్రస్తుతం పత్తి రైతుల నుంచి వినిపిస్తున్నాయి.